# జోడీ మరక

## చూపా శివకోటి

పెద్ద స్వామి వారు—ఊరొచ్చాడు—

పెద్ద పెద్దోళ్ళంతా కల్సి—ఓ రెండు రోజులయినా ఈ ఉళ్ళో ఉండి—ఇన్ని మంచి మాటలు చెప్పి—జనంలో భక్తి భావాన్ని కల్గించాలని మరీ మరీ కోరుకున్నారు ముక్తకంఠంతో చెవి తెగిన మేకల్లా! ఇందరు పెద్దలు ఇలా కోరినపుడు కాదని పోవడం కుదరదు గదా! పైగా పెద్దోళ్ళూ—వాళ్ళ పెళ్ళాలూ— ముస్తాబయివచ్చి—పాదపూజా గ్రటా స్పెషల్‌గా చేసిపోతారు గదా! స్వామి వారికి మేం మరీమరీ దగ్గర' అనే భావం—మిగిలిన జనంపై పడి. ఆయన లేనపుడు ఆస్థానంలో 'వీరే వారుగా? కనిపిస్తారు గదా! పించలయ్యా—సుదర్శనం— సేట్ వెంకటేశ్వర్లు—అబ్బయ్యా—కిట్టప్పా—మొదలయారు వాడూ—వగైరా—టౌను పెద్దలందరూ—పెర్సనల్‌గా తలా అరఘంట స్వామివారితో మాటాడారు.

అందరూ నవ్వు ముఖాలలో—కోరికలన్నీ తీరిన ట్టుగా తృప్తిగా వెళ్ళిపోయారు. మామూలోళ్ళని బయట ఉన్న వందిమాగదు—వదలనూలేదు వారికి ఆ స్వామి దర్శన భాగ్యం దొరకనూ లేదు. పెద్ద పెద్దలు తమ మాటామంతీ తేల్చుకొని హడావుడిగా వెళ్ళిపోయారు కానీ—వారి ఆడవారు మాత్రం స్వామి సందర్శనలోనే, ఆయన్ని విడవకుండా నానా రకాల సేవలు చేస్తూ కాలాన్ని మరచిన మైకంతో ఉండిపోయారు. ఒకవేళ వారి వారి భర్తలు వారే స్వయంగా వచ్చి తీసుకెళ్తామని చెప్పి వెళ్ళారో—ఏమో అర్థంకాదు. నిజానికి అప్పుడు గానీ—అకస్మాత్తుగా స్వామి దగ్గరికెవ్వరైనా వెళ్ళగల్గితే గోపికల మధ్య వెలుగొందిన శ్రీకృష్ణ పరమాత్మలా మనకు కనిపిస్తాడు. ఆ వైభోగ దశ చూసి తీరాల్సిందే కానీ చెప్పేందుకు మాటలు చాలవు. ఆండాళ్ళమ్మగారు తన వయస్సును మరచి స్వామివారి పాదాల చెంత కూర్చుని మోకాళ్ళ వరకూ కాళ్ళు పడుతూ—స్వామి వారి దివ్యమంగళ రూపాన్ని ఏదో, ఏదేదోగా ఊహించుకుని ఊహాలోకాల్లోకి తేలి పోలిపోతూంది.

ఇక అరుంధతి గారు సరేసరి. ఈవిడ సింహాద్రి గారి మూడో భార్య. వయస్సు పిటపిట చేసే వికారాలను కట్టుకున్న బట్టలు ఓపలేక జారిపోతు న్నాయి. అయినా వాటిని లెఖ చేయక స్వామిదే, ఈ తనువూ, మనస్సూ అన్నంత ఇదిగా ఆయన పాదాలను రొమ్ములకు చంపకమాల బౌద్ధ సన్యాసిని లా వేషధారణ చేసుకొని అతి ప్రశాంతంగా ధ్యానంలో ఉన్నట్లుగా కనిపించింది. అసలే అందగత్తె కనుక— అదేదో తేజస్సులాంటిది ఆవిడ సాధుత్వం మంచి బయటకు వెలుగులా ప్రసరించి స్వామిని సైతం తబ్బిబ్బు చేస్తూంది. 'బంగారూ!' అని పిలిచాడు స్వామి. అర్ధనిమీలిత నేత్రాలతో—చంపకమాలను, ఆబగా చూస్తూ అతివినయంగా, వినమ్రంగా లేచి, నెమ్మదిగా స్వామిని చేరింది. అంతవరకూ ఆవిడను 'మందగమన' అనవచ్చు. ఇక స్వామి తలపై కుడిచేతి మంచి— నడుం భాగం దాకా చేతిని జరుపుతూ ఆశీర్వదించాడు ప్రియశిష్యురాలైన చంపకమాలను. మెడ భాగం మంచి చేయి దిగినది మొదలు—చంపకమాలలో గిలిగింత ప్రారంభమై నిభాయించుకుని తమకు ఉపాహారం రాగా కావాలన్నా ఈ శరీరం సిద్ధంగానే ఉంది స్వామీ అన్నట్లుగా మన్మధ బాణాల్లాటి వాడి వేడి చూపులను అరమోడ్పు కన్నులలో బిగించి మరీ వదిలింది.

నిజంగా ఆ చూపులు చూపరితనానికి—శరీరం వణికింది స్వామికి. చంపకమాలే తన స్వామి 'తన దైవం'—తన 'సర్వస్వం' అనిపించిందాక్షణాన.

'చంపా' నువ్వు ఓ నెలపాటు ఆశ్రమవాసంలో ఉంటే నీ కోరికలన్నీ తీరుతాయి. నీ భర్త సూర్యతేజంతో వెలుగొంది కుబేరుడవుతాడు. ఇది నేనంటున్న మాటకాదు—కనిపిస్తున్న దివ్యసత్యం—అంచేతనే వాణి నా నోట పలికిస్తూంది' అని తిరిగి కళ్ళు మూసుకున్నాడు. ఈ వాక్కును విన్న ఆడజనం చంపకమాల అదృష్టానికి ఆశ్చర్యంలో మునిగిపోయి, తేరుకొని, ఈర్ష్యతో కొట్టుమిట్టాడి దాన్ని బయటకు కనిపించనీయకుండా ముద్దమందారాల్లాంటి మొఖాలకు నవ్వు పులుముకొని దోరగా, వగరుగా, భావనలొలికిస్తూ—'అహో! చంపా! నీ భాగ్యమే భాగ్యం. స్వామి సేవా భాగ్యానికి నీవే అర్హురాలవనిపించుకున్నావు. ఇది మన పట్టణానికే రంగుల హరివిల్లులాంటిది. అని చెక్కిలి నొక్కి చమగవ సదిరీ—వదుమున గిలిగింతలు పెట్టి మరీ చెప్పారు. ఈ అదృష్టానికి తన్ను తాను మరచి మైమరచి పారవశ్యంలో మునిగిపోయింది పాపం చంపకమాల.

* * * * * * * *

చంపకమాల ఆశ్రమం మంచి పట్టణానికి తిరిగి వచ్చిన సుభ సందర్భంగా భక్త శిఖామణులూ—స్వామి ఆరాధకులూ, భక్తులూ కలిసి అభినందనసభ లాంటిది ఏర్పాటు చేసారు.

మనచంపకమాల ఆశ్రమం మంచి సరాసరి ఈ భక్త బృందంలోకి మాత్రమే అడుగిడబోతూంది. వేదికను సర్వాంగ సుందరంగా అలంకరించారు. క్రిష్ణ విగ్రహం, గోపికలను అలరిస్తున్నట్టుగా ఉన్నదాన్ని సభావేదికపైన ఉంచారు. మంచి గంధపు దూపం వేసారు. దీపాలను దేదీప్యమానంగా ఉండేలా వెలిగించారు. చంపకమాల రాకకోసం ఎదురు చూస్తున్నారు చకోరపక్షులు లాగా.

అనుకున్న టైం కంటే ఓ రెండు నిముషాలు వెనక భక్త బృందం దగ్గర కారాగింది. చంపకమాల కారు మంచి తన కుడి కాలును నేలపై మోపింది. కొత్త పెళ్ళికూతుర్ని గడపదాటించే సీను గుర్తుకొచ్చింది అక్కడున్న భక్తులకు.

'ఓహో!' అనుకున్నారంతా—కరతాళధ్వనులు చేసారు. కారుమంచి దిగిన చంపకమాల చిలక కొట్టిన జాంపండులా అనిపించింది భక్తులకు. దోర తెలుపుదనం, దోరరంగు ఎరుపు చీరలో పోటీపడి మెరిసిపోయింది. అయినా అవయవాల నిగారింపులో అలుపు కనిపించింది. అసలే చంపకమాల సొగసరి కదా! అందునా—నెలరోజుల పాటు—కామ కసర్లు తింటూ—ఆశ్రమవాసం చేసి వచ్చింది గదా!

ఎంతో లేతదనం—

ఎంతెంతో సౌకుమార్యం—

అలవికానంత నాజూకుదనం.

కన్ను చెదరిపోయే మెరపు.

ఒక్కో అడుగు వేస్తూ వేదిక వద్దకు నడుస్తుంటే—భక్తులంతా దివి మంచి భువికి దిగివచ్చిన దేవతలా నోరొప్పగించి, గుడ్లు తేలేసి చూడసాగారు. వేదికపైకెక్కి ఉచితాసనాన్ని అలంకరించాక సభాముఖంగా అందరినీ కలవ చూసింది చంపకమాల. భర్త జాడ కనిపించలేదు. సభకు మాత్రం ఆ చూపు నిండుతనాన్ని, కొత్తవెలుగునూ ఇచ్చినట్లనిపించింది. వెంటనే 'సభ ప్రారంభం' జరిగింది.

అనేక మంది భక్తులు చంపకమాల దశనూ, అదృష్టాన్నీ గురించి పొగడారు. ఇంకా వేవేవో అయినవీ కానివీ చెప్పారూ. వీరికి సమాధానంగా చిట్ట చివరకు చంపకమాల లేచి "భక్తులకు నమస్కారం ఇదో కొత్త అనుభవం. అంతకుమించి



నేనేం చెప్పలేను. మన ఊహనుమించి అనూహ్యమై నవి కూడా అక్కడ తెల్సుకోవాల్సిఉంది. అవి అక్కడికెళ్ళిన వారికి మాత్రమే అర్థమవుతాయి. అనుభవంలోకి వస్తాయి. ఆ అనుభవాల్ని ఎవరికి వారు పొందాల్సిందే తప్ప చెప్పలేం. మీరు సహృదయతతో నన్నిలా ఆదరించినందుకు కృతజ్ఞతలు'' అని కూర్చుంది అందరికీ నమస్కరిస్తూ.

సభ ముగిసింది.

ఇంటికెళ్దామని కారు ఎక్కబోతుంటే చంపకమాల భర్త కనిపించాడు దూరంగా. కారు ఎక్కడం మానుకొని భర్తదాకా పిచ్చిదానిలా పరుగెత్తి అతన్ని వాటేసుకుంది అందరిలో.

'ఏమిటిది?' అన్నట్టు చూసాడు భర్త.

'ఇంటికెళ్దాం పదండి' అని వెంట పెట్టుకొని వచ్చి—కారెక్కించింది.

గడప దాటాక తలుపులువేసి భర్తను కౌగిలించుకొని పెద్దగా ఏడ్చింది.

అయినా మాటాడలేదాయన—

భారం తీరిందాకా ఏడ్వనిచ్చి— 'ముఖం కడుక్కొనిరా పో! కాఫీ కలుపుతాను అన్నాడు.

వెళ్ళింది—నాలుగు నిముషాలలో ముఖం తుడుచుకుంటూ వచ్చింది. భర్త అందించిన కాఫీ తాగడం ప్రారంభించింది. అప్పుడన్నాడు ''స్వా అర్థమయ్యాడన్నమాట'' అని. నోట మా

రాలేదు చంపకమాలకు. తల ఊపింది అవునన్నట్లుగా.

నవ్వాడు చిద్విలాసంగా.

'స్వాములంతా ఇంతేనా?' అంది మెల్లిగా.

'ఏమో?' అన్నాడు నవ్వుతూనే. ఏదో అర్థమయినట్లనిపించింది చంపకమాలకు. నాకు అర్థమయిందేమిటి? అని ప్రశ్నించుకుంటే మాత్రం సూన్యంగా అనిపించింది.

చంపకమాలకు మాత్రం ఆవిడ భర్త— ఆ తరువాత భార్యగా చూసుకోలేదు. స్నేహితులుగా మాత్రమే ఉండిపోయారు. ●